ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

ఆదివారం 31-1 1971

వింత అభిసారిక

అమావాస్య చీకటి. కన్నుపొడుచుకున్నా ఏమీ కనబడటం లేదు. దానికి తోడు గాలీ-వానా. అతిభయంకరమైన నిశ్శబ్దం, ఆఅర్ధరాత్రి సమయంలో కిటికీలోంచి అలా శూన్యంలోకి చూస్తూ ఎంతోసేపు శిలా ప్రతిమలా నిలబడిపోయింది కళ్ళాలి. ఒకవేళ ప్రకృతికి తన బ్రతుకుకి బలికలు వెదకుతూ ఏవేవో ఆలోచిస్తుంది పిచ్చిగా.

అనుకున్న పనిని సంకోచంతో వాయిదాలు వేసి అతి విలువైన వాటిని పోగొట్టుకుంటారు మనుషులు, తనూ అలాగే చేసింది అందుకే ప్రాణంకంటే అధికంగా ప్రేమించిన భానుమూర్తి గారిని హృదయలేక జేజేతులా దూరంచేసుకొంది ఇక తను ఎవరికోసం జీవించాలి? తానీ బాధను భరించలేదు.

గతం కళ్లముందుకదలుతూ మనసున్న వ్యథ పరుస్తూంది కళ్ళు తుడుచుకొని వెనక్కి తిరిగి బీరువాలో బట్టల అడుగున భద్రంగా దాచిన కవరు తెరచి అందులోని నీలంరంగు ఉత్తరాన్ని అస్పష్టంగా చదవసాగింది. ఎన్నో సందల, వేలమారు చదివింది దాన్ని. ఆరోజ దినచర్యగా మారినది. తను పదిసంవత్సరాలక్రితం స్వహస్తంతో భానుమూర్తిగారికి వ్రాసినరేఖఅది.

"ప్రియమైన భానుమూర్తి మాస్టారుగారికి, నా హృదయ పూర్వక నమస్కారములు. మిమ్మల్ని ఎలా సంబోధించాలో తెలియక చివరికి 'ప్రియమైన' అని ఉద్దేశించినందుకు మీరు అన్యథా భావించరని నానమ్మకం.

నేనెవరినో అని ఆలోచిస్తున్నారుకదూ! వృత్తిరీత్యా మీరు నాకు గురువు.నేనుమీకు శిష్యురాలను. కాని నేనే మీరని. మీరే నేనని చెప్పుంది నా హృదయం. స్పష్టంగా చెప్పాలంటే నేను మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్నాను. మీ అనుమతి లేకుండా మిమ్మల్ని ప్రేమించడానికి నాకు హక్కు లేదంటారేమో? కాని యిదంతా భగవంతుని సృష్టి. ఈ సృష్టి అతి విచిత్రమూ, అపూర్వమూ, అత్యంత సౌందర్య పూరితమూ, ప్రకృతిలోని ప్రతి సుందరమైన వస్తువును, హృదయానికి నచ్చిన ప్రతి వ్యక్తిని ప్రేమించడానికి అందరికీ హక్కు ఉంది. అందుకే మీ అనుమతి లేకుండానే మిమ్మల్ని ప్రేమిస్తుంది నా హృదయం. తప్పుంటారా?

మిమ్మల్ని తొలిసారిగా చూసిన ఆ మధుర క్షణాల్ని నేనింకా మరచిపోలేదు. ఎప్పటికీ మరచిపోలేను అలాంటి మధుర జ్ఞాపకాలు మరచిపోవటం సాధ్యమా?

ఆరోజు మామూలుగానే కాలేజీకివచ్చాను అరగంట ముందుగా. లేడీస్‌రూమ్ అంతా గందరగోళంగా వుంది. నవ్వులూ కేరింతలూ:- మధ్య మధ్య గుసగుసలు, నన్ను చూడగానే అంతానామీదవడ్డారు అందరూ గుబులిబిగా పోటీలు పడి చెప్పారు, చివరికి తెలిసిందేమంటే ఎవరో కొత్త లెక్చరర్ వచ్చారట ఇంగ్లీషుకి. మాసెకండ్ బి ఎ క్లాసుట్రీకి వస్తారట. వయస్సులో చిన్నవారట. సొగసులో పన్నెకాదట. అతి సుందరుడట నవ మన్మథుడట. ఏమే మీతో చెప్తున్నారు. నాకా క్షణంలో చాలా కోపం వచ్చింది నుమండీ! నాకెందుకు చెప్పడం అవన్నీ నా స్వయంవరానికి కాదుగా వచ్చింది (కాని నాకేం తెలుసు మీరు అందుకే వచ్చారనీ!).

గంట మ్రోగింది. మొదటి పీరియడే ఇంగ్లీషు పోయిట్రీ. ఒక్కసారే అంతా నోళ్ళు మూసుకుని పుస్తకాలు సర్దుకొని క్లాసులోకి వెళ్ళి బుద్ధిగా ఎవరి స్థానాల్లో వాళ్లం నిశ్శబ్దంగా కూర్చున్నాము. వెనకనుంచి మొగపిల్లలు చేసే అల్లరిని వినవద్దు నటిస్తూ వింటూ మధ్య మధ్య ద్వారంవైపు దొంగచూపులు చూస్తూ, చేతుల్లో పుస్తకాలుంచుకుని తచువుతున్నట్లు నటించాము.

ఎవ్వరూ కూడకుండా మెల్లిగా ద్వారం వైపు చూసి నిరాశతో కళ్ళు దించి ఆలోచిస్తున్నాను పరధ్యాన్నంగా. మరుక్షణంలో మీరు రావటమూ, అందరూ నిలబడటం, కూర్చోవటం జరిగింది. కాని నేనలాగే అచేతనంగా మిమ్మల్ని చూస్తూ నిలబడిపోయాను. ఆక్షణంలో నాకు మీ రూపం తప్ప ఏమీ కనుపించలేదు. క్లాసంతా గొల్లుమని నవ్వేప్పటికి తేలోకంలోకి వచ్చి పరిస్థితి గ్రహించుకొని సిగ్గుతో క్రుంగి తలొంచుకొని కూర్చుండిపోయాను. మీరు పాఠం చెప్పడం ప్రారంభించారు. ఎలాగో ధైర్యం కూడదీసుకుని తలెత్తాను. మీచూపులు పరుగెత్తిపచ్చి నాకళ్లలో నిలిచాయి ఒకేఒక్క క్షణం ఎంత వాడిగావుందా చూపు. మరుక్షణంలో శాతల క్రిందికి వంగిపోయింది. ఎంత అందంగా ఉన్నారప్పుడు! అందమైన ఆరడుగుల పచ్చనివిగ్రహం. ఉంగరాలు తిరిగిన జుట్టు, విలువైన దుస్తులతో వున్న మీరూపాన్ని ఎలా మరచిపోగలను? ఆరూపం అలాగే నా హృదయ ఫలకంపై హత్తుకు పోయింది. ఆ క్షణంలోనే నన్ను మీ కర్పించుకున్నాను నా మనో మందిరంలో మీసుందర విగ్రహాన్ని ప్రతిష్ఠించుకొని ఆరాధించటం ప్రారంభించాను.

మీక్లాసు ఎప్పుడుపస్తుందా అని ఎదురుచూసేదాన్ని. కాలేజీ ఆవరణలో యాంత్రికంగా నడుస్తున్నా నాకళ్ళు మీకోసం గాలిస్తూనే వుండేవి. మీరు కనుపించినవుటెల్లా మెరిసే కళ్లతో చిరునవ్వులు చిందించేవారు నన్ను పలకరిస్తూ రేమోనని ఉలిక్కి పడే తెత్పుకొని నా హృదయాన్ని విప్పి మీ విశాల హృదయంపై వాలి మీవెచ్చని కౌగిలిలో కరిగిపోవాలని కలలుకంటూ రోజులు, వారాలు, నెలలు ఊహాలోకాల్లో విహరిస్తు గడిపాను

కాని విధి ఒక్కొక్కసారి వక్రిస్తుందని విపక్షణ మూడదని గ్రహించలేకపోయాను.

ఆ రోజు ప్రత్యేకంగా అలంకరించుకొన్నాను. మనస్సంతా కొత్త కొత్త ఆశలతో మత్తుగా వుంది. ఎలాగైనా ఆరోజు నాలేఖను మీకు అందించాలనే దృఢ నిశ్చయంతో కాలేజీకి వచ్చాను నా కళ్ళు మీ కోసం వెదుకుతూనే వున్నాయి. కాలేజీ అంతా ఏదో గందరగోళంగా వుంది. విద్యార్థులు గుంపులు గుంపులుగా ఆవరణలో నిలబడి ఏవేవో మాట్లాడుకొంటున్నారు అందరి ముఖాల్లోనూ ఏదో విషాదము తాండ విస్తోంది. లేడీసరూమ్ లోకి వెళ్ళాను. అక్కడా విషాదమే అంతా ఒక చోట చేరి విచారవదనాల్తో మాట్లాడుకొంటున్నారు కారణం తెలుసుకోందామని దగ్గరకి వెళ్ళే మా క్లాసుమేట్ చెప్పింది అంతే ఒక్కసారి 'అమ్మో' అని అరచి విరుచుకుపడిపోయాను, ఎంతసేపు అలా మూర్ఛలో వున్నానో తెలియదు ముఖానికి చల్లని నీరు తగలగానే స్పృహవచ్చింది. కనురెప్పలు బరువుగావున్నాయి మెల్లగా కళ్ళుతెరచిచూచాను ఒక్కొక్క రిముఖాన్ని గుర్తించాను. అంతా ఆతృతగా చూస్తున్నారు. ఎందుకిలావున్నాను? అవును... లెక్చరర్ భానుమూర్తి...కారు ప్రమాదం గురుకొస్తున్నాయి ఒక్కొక్కటే గుండెల్లో అగ్ని పర్వతాలు బద్దలవుతున్నాయి. తెప్పున కేకవేశాను. ఎక్కడికో పోతున్నాను జారిపోతున్నాను అంతులేని అగాధంలోకి స్పృహ తప్పింది...

మెలకువ వచ్చింది కళ్ళు తెరచాను నా గదిలోనే నా మంచంలోనే వున్నాను నా పనులు లోక్కి క్కిటి రని వీంచాయి. అరే! యిదంతా కలా? ఆనందంతో లేవబోయాను కాని ఒళ్ళంతా నొప్పులు—నీరసం, లేవలేక పోయాను, "ఎలావుందమ్మా! పదు కోలేవకు" అన్నారు నాన్నగారు పిచ్చిత్తల్లి నెల రోజుల్లో చచ్చి బ్రతికింది" అంటూఆప్యాయంగా తల నిమురుతుంది. అమ్మ. నెలా అంటే? యిదంతా కలకాదా? వెనువెంటనే ఎర్రటి రక్తం రక్తంలో మీదేహం వత్తళ్ళమయ్యాయి "అమ్మా"! అన్నానుబాధగా చేతుల్లో ముఖాన్ని కప్పుకున్నాను కాని కన్నీళ్ళు రావటంలేదు అనికూడా నా హృదయంతోపాటు. నా మనస్సుతోపాటు గడ్డకట్టుకొని పోయాయి కాబోలు!

కాలచక్రం క్రమం తప్పకుండా తిరుగుతూనేవుంది. కాలంతోపాటూ నేనూ జీవించే వున్నాను. కాని ఏ ఆనందంలేదు ఏ బాధాలేదు నిర్వికారంగా జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను.

పిచ్చిమానవుడు తను ప్రాణంలో ప్రాణంగా ప్రేమించే మనిషి ఒకనాడు లేకుండా పోతాడని తెలిసి ఆ వెలితిని తలచుకొని భయపడతాడు తన ప్రియమైన మనిషి మరణించినప్పుడు అతనితో పాటు లోకం స్థభించి పోతుందని సూర్య చంద్రులు ఉదయించటం మానివేస్తారనుకుంటాడు. కాని అలాగేమీ జరగదు. లోకం మామూలుగానే నడుస్తుంది. దానికేమీ లోటురాదు, కాలచక్రం నిరంతరం తిరుగుతూనే వుంటుంది ఎవరిపంతువచ్చినప్పుడు వారు ఆ చక్రాన్ని దిగిపోతుంటారు

మీరు వెళ్ళిపోయారు. ఈ విశాల విశ్వంలో నేను ఏకాకిని నాహృదయం మీతోపాటే ఆలోకానికి వచ్చింది. కేవలం దేహం మాత్రం మిగిలివుంది దానికి మనసులేదు. చైతన్యంలేదు కోరికలులేవు

నాకు హక్కుంపిద మమకారంలేదు కాని ఆత్మహత్య చేసుకునే ధైర్యంలేదు. అందుకే ఎప్పుడోవచ్చే భగవంతుని పిలుపుకోసం ఎదురుచూస్తూ యాంత్రికంగా కాలంగడుపుతున్నాను. మీరాలోకంలోంచి నన్నుచూస్తూ, నాకోసం నిరీక్షిస్తూ వుంటారని అనిపిస్తుంది

పర్వతిదినం ప్రభాత సంధ్యా సమయాల్లో పూలమొక్కల మధ్య కూర్చుని సూర్యభగవానుని పసిడికిరణాలవైపుచూస్తూ మీ గురించి ఆలోచిస్తూ వుంటాను. అర్ధరాత్రి మీకటికి చూస్తూ ఏకాంతంలోనే మీరు వస్తారని నిరీక్షిస్తూ వుంటాను. రేపు... రేపు... యిలాగే ఆశతో నిరీక్షిస్తుంటాను. మీరురాకపోతేఎప్పటికో ఒకప్పుడు తప్పకుండా వస్తారు. నేనుపడే దాకాఅక్కడే వుంటారు కదూ!"

* * *

డైరీని అలాగే గుండెలపై హత్తుకుని ఆలోచిస్తూ వుండిపోయింది లెక్చరర్ కళ్యాణి తను జీవితాంతం నన్నుగానే గడపటానికి నిశ్చయించుకుంది.

మళ్ళీ తెల్లవారితే కాలేజి... విద్యార్థులు ...పాఠాలు...ఇలు యిదే జీవితం.

లోకం నమ్ముతుందా తనది విఫల ప్రేమ అని? బైగా అపనిందలువేస్తుంది తన నిరికితనమే తన జీవితాన్ని నాశనం చేసింది ఒకవేళ తను ధైర్యం చేసుంటే యిలా జరిగేది కాదేమోనని తన నమ్మకం ఆ" పొరపాటుకు తన్నుతాను నిందించుకుంటూ కవలం తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకోసం బ్రతుకుతుంది.

అనంతమైన ఈ మహాసముద్రంలో తానొక నీటి బిందువు అన్ని బిందువులతో పాటూ తానూ కదిలిపోయింది.

జానపద సాహిత్యంలో హాస్యరసము

"జానపద సాహిత్య వారసత్వం అలవాలు. నాగరికతల విలువలు వికృతధ్వనించే సాహిత్యం' అన్నారు ఆలెగ్జాండర్ యాగిర్ ప్రాఫే. అయితే యీ జానపద గేయ సాహిత్యంలో ఆచార సంప్రదాయాలు. నాగరికతా విలువలతోపాటు మానసికానందాన్ని కలుగజేసూ నీతిని బోధించే హాస్యరస గీతాలు కోకొల్లలు. ఒక్కొక్క ప్రదేశంలో లభించే జానపద గీతాలు ఒక్కొక్కటాగ ఉంటాయి అందువల్ల నంటే ఏ ప్రదేశపు గీతాలు ఆ ప్రదేశపు ఆచారాన్ని మేళవించుకొని ఉంటాయి అందుకే సుప్రసిద్ధ జానపద గేయ సాహితీ పరిశోధకులు శ్రీ ఎల్లోరా జానపద గేయ సాహిత్యం గురించి యిలా అన్నారు— "హిమాలయ శిఖరాగ్రం నుండిన పుట్టి వివిధ ప్రదేశాలను దాటుకుంటూ కొండగుట్టలను చుట్టుకొని సరరరాలాగా ప్రవహించిన గంగ పలెనే- అది మానవుని అమాయక హృదయంలో పుట్టి ఆనోటా ఆనోటా పల్లెలకి ఎగబాకి ఆ ప్రయాణంలో ఆయా మాండలికి పదాలను తనలో లీనం చేసుకుంటూ ఎక్కడోపుట్టి, ఎక్కడికో ప్రయాణం సాగించింది యీ జానపద గేయ వాఙ్మయం సవంతి" ఈ వాక్యాలు నూటికి నూరుపాళ్ళు నిజమనే ఒప్పుకోవాలి

ఏ భాషలోనైనా ఏ సాహిత్యమైనా నవరసమిశ్రితమై యుంటుంది నవరసాలలో హాస్యరసానికూడా ఒక ఉత్కృష్ట స్థానముందని చెప్పవచ్చు. ఎందువల్లనంటే హాస్యరస రచనవల్ల పఠిత తద్వారా ప్రేక్షకుడు ఆనందిస్తాడు తద్వారా నవ్వుతాడు నవ్వు ఆరోగ్యానికి చిహ్నం. అయితే హాస్యరసం కోసం బూతులని, అభూత కల్పనలని నింపకూడదు. అలాంటి హాస్యం కిలకాలం నిలవదు జానపద గేయాలలో నునిశితమైన హాస్యం, తద్వారా గమనార్హమైన నీతి మనకి నున్నిష్టంగా కనబడుతుంది. ఎలా గో చూడండ-

స్కూల్లో చదువుకునే చిన్న పిల్లలకి సహజంగా మేష్టార్లంటే భయం. అందువల్ల నంటే ఏలెక్కచేసే తీసుకొని రాకపోయినా క్లాసులో ఏతప్పుచేసినా మేష్టారు కొడతారు. లేదా ముళ్ళలాటి మాటలతో చీల్చుతో బాధిస్తారు అందుకే కొంతమంది గడుగ్గాయిలు మేస్టారిని ఏడిపిస్తారు. ఏమని?

"మేష్టారు, మేష్టారు
మెట్టొంకాయ్
మేష్టారు పెళ్ళాం
సిట్టొంకాయ్"-

నిజమేమరి! మేష్టారు రోజూ తిడుతూ బాధిస్తారు కాబట్టి ముళ్ళతోకూడిన మెట్టొంకాయ్. మేష్టారు పెళ్ళాం బాలీవాలని జీతం తచ్చి బలితో జీవితాన్ని నెట్టుకొస్తూ సన్నగా వుంటుంది కాబట్ట నీటొంకాయ్ ఏమని జవాబిస్తుందో చూడండి.

కోడలు: పండుగా వొచ్చింది
వో అత్తగారు!
పండక్కి బియ్యము
ఎన్ని పోసేది?

అత్త. వెయ్యవే నిచ్చెనా
తియ్యవే గాది
పొయ్యవే తలగీచి
తవ్వెడూ బియ్యం
ఆబియ్యం నానేసి
పిండీగా దంచి
పిండివంటలు చేసి
అరిసెల్లు వండు—

తలగీచి తవ్వెడు బియ్యంతో పిండి వంటలు మా తమే కాకుండా అరిసెలు కూడా వండమంటాది అంతటితో ఊరుకుందా? ఇంకా ఎ మంటుందోచూడండి అత్తగారు-

ఇరుగూపొరుగూ
వారికింతింత పెట్టు
ఇంట్లోని పిలలకు
కసరకా పెట్టు
మావటికి మాదుకు
మారుమూతెట్టు
మరునాటి చల్లలకు
మరుదులకుపెట్టు
పొట్టేళ్ళు రావటం
మంచమెక్కి కొర్లటం
నిదపటి పోవటం—"

చూశారా? యీ గీతంలో హాస్యంగానే కడుపునిండా మెక్కితే వచ్చేఉపద్రవాన్ని దాన్ని పారద్రోలే నివారణోపాయాన్ని వెల్లడించారు జానపదగీతకర్తలు

పెళ్లయిన తరువాతనుండి సాధారణంగా స్త్రీకి మొగుడిపట్ల యిష్టత. అత్తమామల పట్ల అయిష్టత వుంటుంది అందుకే జానపదగేయాలలో 'అత్తాకోడళ్ళకి సంబంధించిన అనేక పాటలలో హాస్యరసం ఉట్టిపడుతూ సునిశితమైన నీతి ప్రబోధన నిస్పష్టమౌతుంటుంది. అత్తాకోడళ్లకి సంబంధించిన పాటలు యీ సాహిత్యంలో చాలా వున్నాయి

ఒకస్త్రీ ఇష్టమైన తనభర్తకూ, ఇష్టంలేని అత్తమామలకు తెడాచూపుతూభర్తంటే

అసంతం

తనకుగల ప్రేమాభిమానాల్ని. అత్తమామలన్నా, బావాపడనలన్నా తనకు గల కోపాన్ని కసిని ఎలా వివరిస్తుందో చూడండి-

మొగుడంటే మోహమాటం
లేదూ నాకు
అత్తంటే అసహ్యం
అసలే నాకు-
మొగుడికైన మల్లెపువ్వుల
పక్కేస్తాను
అత్తకైన నూతిమీద
పక్కేస్తాను
మామకైతే నల్లేరు
పక్కేస్తాను
మొగుడికైతే మంచి గంధం
బాగా తీస్తాను
ఒదినకంటె అవపిండి
బాగా రాస్తాను
మరిదికైన దూలగుండ
బాగారాస్తాను
వచ్చినవారికి నల్లేరు
నలుగులెడ్తాను— మొగుడంటే

ఇది కోడలికి అత్తమామలపట్ల వుండే అభిప్రాయాన్ని సూచిస్తుంది అయితే సాధారణంగా కోడళ్లని అత్తగారు సాధిస్తూంటుందని మనంవింటూంటా అందుకు సంబంధించినదొక హాస్యర గీతం వుంది చూడండి.

పండుగవొచ్చింది పండిక్కి ఎన్ని
బియ్యం పొయ్యాలి ఏమేం చెయ్యాలి? అని
అమాయకంగా అడిగే కోడలికి అత్తగారు
ఏమని జవాబిస్తుందో చూడండి.

కోడలు: పండుగా వొచ్చింది
వో అత్తగారు!
పండక్కి బియ్యము
ఎన్ని పోసేది?

అత్త. వెయ్యవే నిచ్చెనా
తియ్యవే గాది
పొయ్యవే తలగీచి
తవ్వెడూ బియ్యం
ఆబియ్యం నానేసి
పిండీగా దంచి
పిండివంటలు చేసి
అరిసెల్లు వండు—

తలగీచి తవ్వెడు బియ్యంతో పిండి వంటలు మా తమే కాకుండా అరిసెలు కూడా వండమంటాది అంతటితో ఊరుకుందా? ఇంకా ఎ మంటుందోచూడండి అత్తగారు-

ఇరుగూపొరుగూ
వారికింతింత పెట్టు
ఇంట్లోని పిలలకు
కసరకా పెట్టు
మావటికి మాదుకు
మారుమూతెట్టు
మరునాటి చల్లలకు
మరుదులకుపెట్టు
మనయింటి పాలేర్లు
మురియంగ పెట్టు
మనయింటి మరదలు
మనసులో పెట్టు
మిగలగా వుండేది
పనిమనికిపెట్టు-

ఇంతమందికి పెట్టమని శాసిస్తుంది అత్తగారు. ఇలాంటి అత్తగారుంటే ఆ సంసారం సాగినట్లే ఇలా మాటి మాటికి ప్రతి చిన్న విషయానికి అరిష్టపెట్టి అత్తలను బుదిలెచ్చుకోమని, కోడలు కూడా సాటిస్త్రీయేనని గుర్తించి గౌరవంగా చూడమని ప్రబోధించడమే యీ గీతంవుద్దేశ్యం అయితే యీ నీతి ని బోధించటానికి హాస్యాన్ని ఆయుధంగా వాడేడు జానపద గేయ రచయిత

పెళ్లలాగానే అమ్మాయిని అత్తవారింటికి పంపిస్తారు. అత్తవారింటికి పంపించే ముందు తమపిలకి ఎన్నో బుద్ధులుచెప్పారు. పుట్టింటికి. మెట్టింటికిగౌరవంతెచ్చే విధంగా బుద్ధికలిగి మసలమని బోధిస్తారు. ఇలాంటి పాటలు పనకు ఎన్నో జానపదగేయ వాఙ్మయ సవంతిలో లభ్యమవుతాయి.

సమాజం మారింది. మనుష్యుల తత్వాలు మారుతున్నాయి. అత్తారింటికి పోగానే అమ్మాయిని అత్తమామలుసాధిస్తారని తెలిసి అక్కడ ఎలా వుండమని బుద్ధి చెప్తున్నారో యీ గీతం చూస్తే మీకే అర్థమవుతుంది-

ప్రతివ్రతా ధర్మంబు
భక్తితోనలిపి
అతని చెంపమీద
అంటిస్తూవుండు
మగనితో నీకనలు
సరిపడపోతే
పగదానివలెనీవు
పడలోవుతల్లి
అత్తమామలునీకు
అతకకాయుంటే
క్రొత్తమగ్గులు పెట్టి
కృంగతీయతల్లి
సేవచేయించుకో
చిన్నతలచాతే
బావగారిని నీదు
బానినగచూడు
తోడికోడలిబిడ్డ
కూడికెడెన్నె
పీటలోపచ్చకొని
ఒకటెంపమ్మ
అత్తవచ్చినన్ను
పనిచెయ్యకుంటే
తలకి పరిసెలో
పడలెయమ్మ
పెద్దలూ నినుచూసి
పింపవచ్చిరి
పెద్దపెట్టునగోం
పెట్టికేకెయవే
ఏకువలెపెర్తుంగ
ఎరుగనట్టుండి
మేకువలె లిగనుకుని
మేలుకొనియుండు—'

ఇలా నిజంగా ఆ అమ్మాయి హింసపెడ్తే సంసారం నడుస్తుందా? ఇలా బోధించే పెద్దలూ ఉండరు, పాటించే అమ్మాయిలూ ఉండరు. అత్తవారింటి అణగిమణగి ఉంటూ ఖ్యాతి తెమ్మని చెప్పటమే యీ గీతం వుద్దేశ్యం. యీ గీతం హాస్యంగా హెచ్చరిక చేస్తుంది కొంటెగా ప్రవర్తించే అమ్మాయిలకు అంటే

'హరిలసంత్ హరికథ లనంత' అన్నట్లు జానపదగేయ సాహిత్యంలో హాస్యరస గీతాలుకూడా అనంతమైనవే. యీ పాటల ద్వారా ఎన్నోసంగతులు నుసితంగా మనకి కన్పడతాయి ఏ గీతం పాడుకున్నా కాస్తంత మానసిక ఆనందం కల్గుతుంది. అన్నిసాహిత్యాల వలెనే జానపదగేయ సాహిత్యం కూడా హాస్యరసంలో ఒక ఉన్నత స్థానాన్ని సంపాదించుకొనియున్నదని చెప్పవచ్చు.

గ్రామాలలో వైద్య సౌకర్యాలను మెరుగు పరచే కృషి

వైద్య కళాశాలలకు అనుబంధంగా ఎనిమిది సంచార వైద్యాలయాలు ప్రారంభించడంతో వైద్య విద్యారంగంలోనూ, వైద్య సేవా రంగంలోనూ నూతన శకం ఆరంభం అయింది వైద్యాధికారులు ఇతర ఉద్యోగులు గ్రామాలలో స్థిరపడడానికి ముందుకు రానందుకు. ఫలితంగా ఆరోగ్యరక్షణకు సంబంధించిన సౌకర్యాల విషయంలో పట్టణ గ్రామ ప్రాంతాలమధ్య తీవ్ర వ్యత్యాసం కన్పిస్తున్నది ఆరోగ్య పరిస్థితిపట్ల భారతదేశంలోఆరోగ్యరక్షణకార్యక్రమాలు పథకాలకు రూపొందిస్తున్న పెద్దలు ఆందోళన వ్యక్త పరిచారు

విస్తారంగాఉన్న గ్రామ ప్రాంతాలజనాబా అవసరాలను, పరిమితంగా ఉన్న మన వనరులను దృష్టిలో ఉంచుకొని, పట్ల భద్రతకంటె దిగువస్థాయిలో వైద్యవిద్యకు సంబంధించిన అన్ని అంశాలనూ పరిశీలించేందుకుగాను భారత ప్రభుత్వం 1968 అక్టోబరులో ఒక సంఘాన్ని నియమించింది నగరాలలోని పెద్ద వైద్యాలయాలలో అత్యంత ఆధునికమైన ప్రయోగశాలలు, రోగ నవిధాం పరిశీలనకు అనువైన పరిశోధన కేంద్రాలు ఉంటాయనీ, ఇటువంటి వైద్యాలయాల్లో మంచి శిక్షణ పొందిన యువకులైన వైద్యాధికారులను గ్రామాలకు పంపితే వారు నిస్సహాయులు అవుతున్నారనీ, మామూలుగా ఎక్కువ వైద్య కళాశాలలో జ బ్బు లు నయం చెయ్యడం ఎలాగాలోదిస్తున్నారనీ అందువల్ల వైద్య విద్యాబోధనలో కొన్ని మార్పులు తీసుకొని రావటం అవసరమనీ ఈ సంఘం అభిప్రాయ పడ్డది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వైద్య కళాశాలల సంఖ్య నాలుగు రెట్లు, ఈ కళాశాలలలో సీట్లసంఖ్య ఆరురెట్లు పెరిగింది. ఈ నాడు దేశంలో మొత్తం 95 వైద్య కళాశాలలున్నాయి వీటిలో ఏటా 12,000మంది విద్యార్థులు చదువుతున్నారు చతుర్థ పంచవర్ష ప్రణాళిక కాలంలో మరో ఎనిమిది వైద్య కళాశాలలు ఏర్పాటు చెయ్యాలనీ, ఫలితంగా ఏటా 13,000 మంది విద్యార్థులను ఈ కళాశాలల్లో చేర్చుకొనే అవకాశం కల్పించాలనీ ఉద్దేశిస్తున్నారు. అయితే ఇప్పటికి గ్రామాలలో పని చేయగల వైద్యుల కొరత ఎక్కువగానేఉన్నది గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాతివదిక సదుపాయాలు కూడా ఉండడం లేదనీ, గ్రామ ప్రాంతాలలో పనిచేయడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించడం జరగలేదనీ వైద్యులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఉపకులైన వైద్య పట్టభద్రులు అనేకమంది పెద్ద నగరాలకు ఎక్కువగా ఎగబడడం, అక్కడ అప్పటికే బాగా స్థిరపడిన ప్రయివేటు డాక్టర్ల పోటికి తట్టుకోలేక నిరుత్సాహపడడం జరుగుతున్నది. ఇలా నిరుత్సాహం, నిస్పృహ చెందిన వైద్యులు పెద్ద జీతం వస్తుందనీ, పని పరిస్థితులు మెరుగ్గా ఉంటాయనీ ఆశపడి విదేశాలకు వెళుతున్నారు. ఇప్పటి అంచనాలనుబట్టి సుమారు 6,500 మంది వైద్యులు బ్రిటన్‌కూ, సుమారు 2,500 మంది వైద్యులు అమెరికా, కెనడా, ఇతర పాశ్చాత్య దేశాలకు వెళ్ళి ఉద్యోగాలు చేస్తున్నారని తెలుస్తున్నది.

మన దేశ జనాభా సుమారు 54 కోట్లు. కాగా ఇందులో నూరింట 63 మంది 5,60,000 గ్రామాలలో నివసిస్తున్నారు మన దేశంలో ఆధునిక వైద్య విద్యార్థ్యయనం చేసిన వైద్యుల సంఖ్య సుమారు 1,05,000.అంటే ప్రతి5,100మంది ప్రజలకుఒక్క వైద్యుడుచొప్పున ఉన్నారని చెప్పుకోవచ్చును. అయితే వైద్యులలో నూరింట 70 మంది నగరాలు పట్టణాలు చిన్నపట్టణాలలో వైద్యం చేస్తున్నారు. అలాగే గ్రామాలలో వైద్యాలయాలలోని పడకల సంఖ్య తక్కువగా ఉన్నది.

ఒక్కొక్క ప్రాథమికఆరోగ్యకేంద్రం ద్వారా 80 వేలనుంచి 1 లక్ష 20 వేల మంది ప్రజలకు వైద్యసహాయం అందచేయాలని ఆశింపబడుతున్నది. కాని ఇది ఎంతమాత్రం న్యాయంకాదు. ఈ పరిస్థితిని చక్కబరచడానికి బహుళార్థ సాధక పథకం ఒకటి రూపొందించారు. సంచార వైద్యాలయాల తాలూకు భారత ప్రభుత్వ సంహాదారు డాక్టర్ వి.కె. దొరైస్వామిఈ పథకం అమలు విషయంలో అజ్ఞాయిషీ వహిస్తున్నారు

నమోనా పథకంక్రింద రాష్ట్రానికి ఒక వైద్య కళాశాల ఎన్నికబేసి శిక్షణ, వైద్య సేవా సదుపాయాలతో 50 పడకలసంచార వైద్యాలయాన్ని ఏర్పాటుచేస్తారు. ఇందుకు అవసరమైన సాధన సామగ్రులు, మోటారు వాహనాలు సరఫరా చేస్తారు. అధ్యాపకులకు. విద్యార్థులకు, ఇతర ఉద్యోగులకు గాను గుడారాలువేసి అవసరమైన వసతి సౌకర్యం కల్పిస్తారు. ఈ వైద్యాలయాలలో వైద్య కళాశాలలోని వివిధ వైద్య విద్యాధ్యయన శాఖలకు చెందిన అధ్యాపకులు-ఒక్కొక్క శాఖనుంచి ఒక్కొక్కరు చొప్పున వస్తారు. వైద్యవిద్య చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 10 నుంచి 15 మంది, పట్టభద్రతానంతరం వైద్య విద్య అధ్యయనం చేస్తున్న అశ్వర్థులు 5 నుంచి 6 గురు, నర్సు శిక్షణలో చివరి సంవత్సరం శిక్షణ పొందుతున్న 10 నుంచి 12 గురు శిక్షణార్థులు ఒక నెల రోజులపాటు ఈ వైద్యాలయంలో ఉంటారు. మధ్యాహ్నం పూట వీరంతా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాలూరు ఉద్యోగులు, మలేరియా, మసూచి నివారణ కుటుంబనియంత్రణవంటి కార్యక్రమాలు అమలు పరుస్తున్న ఉద్యోగులతో కలిసి ఆ గ్రామస్థుల ఇండ్లకు వెళతారు. సంచార వైద్యాలయంలోనూ, గ్రామస్థుల గృహాలలోనూ శిక్షణ, సేవా కార్యక్రమాల విషయంలో ఆయా అధ్యాపకులు అజ్ఞాయిషీ వహిస్తారు ఇలా చెయ్యడం వల్ల వైద్యులకు గ్రామ ప్రాంతాలలో వైద్యానికి సంబంధించి మంచి పరిజ్ఞానం, అనుభవం కలుగుతుంది. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక పరిణామాలు వచ్చిన కారణంగా గ్రామ ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. మున్ముందు వారే స్వయంగా వైద్యాలయాలు నెలకొల్పవచ్చును. అటువంటి వైద్యాలయాలలో ఇలా శిక్షణ పొందిన వైద్యులు ముందుకు వస్తారు అవసరమైన సందర్భాలలో వైద్య కళాశాలల నుంచీ, జిల్లా ప్రధాన వైద్యాలయాలనుంచీ నిపుణులను ఇక్కడ పంపవచ్చును. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులకు, ప్రయివేటు డాక్టర్లకూ ఆధునిక వైద్య శాస్త్రం గురించి తాజాగా చెప్పవలసిన విశేషాలు బోధించడానికి ఈ సంచార వైద్యాలయాలలో అప్పుడప్పుడు సమావేశాలు ఏర్పాటు చెయ్యాలనీ. పునశ్చరణ తరగతులు నిర్వహించాలనీ ఉద్దేశిస్తున్నారు. ఈ పథకం అమలువరచడం మూలంగా ఎక్కువ మంది వైద్యులునగర పట్టణ ప్రాంతాలకు ఎగబడకుండా నివారించడానికేకాక, వారు విదేశాలకు వెళ్ళిపోవలసిన అవసరం లేకుండా చెయ్యడానికి కూడా వీలుకలుగుతుందని ఆశిస్తున్నారు.

ఇప్పటికే ఇటువంటి వైద్యాలయాలు ఎనిమిది ఏర్పాటు అయ్యాయి. వచ్చేనెల ఆఖరునాటికి ఇటువంటి మరో 13 వైద్యాలయాలు ఏర్పాటు చేస్తారు. అప్పుడు సంచార వైద్యాలయాల సంఖ్య 21 కి పెరుగుతుంది. క్రమంగా దేశంలో ఉన్న 95 వైద్య కళాశాలలకు అనుబంధంగా ఇటువంటి శిక్షణ, సేవా సదుపాయాలుకల వైద్యాలయాలు నెలకొల్పడం జరిగితే ప్రతి సంవత్సరం 9,000 నుంచి 10,000 మంది ఎమ్.బి.బి.ఎస్. చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకూ, సుమారు 5,000 మంది చివరి సంవత్సరం నర్సు శిక్షణ పొందుతున్న శిక్షణార్థులకూ 7,000 నుంచి 8,000 మంది ఇతర ఉద్యోగులకు ఇలా శిక్షణ లభిస్తుంది. వైద్య నిపుణులు తప్పనిసరిగా అప్పుడప్పుడు నిర్ణీత దినాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, గ్రామస్థులు స్వయంగా నెలకొల్పే ప్రయివేటు వైద్యాలయాలు సందర్శించేలా చెయ్యవలసి ఉన్నది. ఒక గ్రామం